
తాండూరు: అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

పరిగి: పోలీస్‌స్టేషన్ వద్ద బీఆర్ఎస్ నాయకులు

పూడూరులో..

ధారూరులో..

# ఊరూరా నిరసన హోరు..

- లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి
- అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు అందజేత
- ప్రభుత్వ తీరు మారకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, కొప్పుల మహేశ్‌రెడ్డి

తాండూరు, డిసెంబర్ 17: లగచర్ల గిరిజన రైతులను వెంటనే విడుదల చేయాలని, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేం దర్‌రెడ్డి సహా లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు మంగళ వారం తాండూరులో నిరసన కార్యక్రమం చేపట్టారు. బస్ స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ రాజూగౌడ్ మాట్లాడుతూ లగచర్ల రైతులను అక్రమంగా జైలులో నిర్బంధించి థర్డ్ డిగ్రీలు ప్రయోగించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాక్షస ఆనందం పొందుతున్నారని పేర్కొన్నారు. ఇది ప్రజాస్వామ్య తీరుకు విరుద్ధమన్నారు.అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించే చర్య అని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తెలంగాణ రాష్ట్రంలో డ్రామా ఆడుతున్నారని పేర్కొన్నారు. రేవంత్ ప్రభుత్వం కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తూ రైతులకు బెయిల్ రాకుండా అవ రోధాలు సృష్టిస్తుందన్నారు. రైతులను జైల్లో ఉంచి ఇబ్బందులకు గురిచేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తండ్రి విఠల్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల హక్కులను రక్షించడం ప్రభుత్వ బాధ్యత, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విలువలతో ప్రభుత్వాలు ముందుకు సాగాలన్నారు. లగచర్ల ఘటనలో నిరంకుశ విధానాలకు పాల్పడుతున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమమని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు మారక పోతే తీవ్రస్థాయిలో ఉద్యమాలు చేపడతామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు వీరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సి రెడ్డి, శోభారాణి, సంగీతాఠాకూర్, అనురాధ, నరేందర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్‌చారి, శ్రీనివాస్‌రెడ్డి, ఇంతి యాజ్, రమేశ్, ఇర్షాద్, సలీం ఉన్నారు.

**పరిగి:** లగచర్ల ఘటనలో అరెస్టు చేసిన రైతుకు బేడీలు వేసి తీసుకువెళ్లడం, బెయిల్ రాకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం ఇచ్చేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ సర్పంచ్‌లు ప్రవీణ్, శ్రీనివాస్, నాయకులు రవికుమార్, ఆసిఫ్, బలాలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని వ్యక్తిగత పూచీకత్తుపై వదిలిపెట్టారు.

**పూడూరు:** కాంగ్రెస్ పాలన విఫలమైందని మాజీ ఎంపీపీ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు వెంకటయ్య, రాజేందర్ పేర్కొన్నారు. పూడూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజక వర్గం లగచర్లలో గిరిజన రైతుల భూములు లాక్కొని ఇబ్బందులకు గురి చేస్తున్నరని తెలిపారు. రైతుల చేతులకు బేడీలు వేయడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజేందర్‌రెడ్డి, రాజేందర్, ఎల్.సత్యనారాయణ, సతీష్ పంతులు, శ్రీనివాస్‌గౌడ్, కిరణ్ ఉన్నారు.

**ధారూరు:** మండల కేంద్రంలోని మేయిన్ రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ లగచర్ల రైతులను జైలు నుంచి వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు .రైతు హీర్యానాయక్‌కు గుండె పోటు వస్తే బేడీలు వేసి దవాఖానకు తీసుకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. అక్కడున్న ఇద్దరు చిన్న ఉద్యోగులను సస్పెండ్ చేయడం సరికాదని, ప్రభుత్వమే ఇందుకు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, నాయకులు సంతోష్ కుమార్, యాత్రగౌడ్, శశిధర్ రెడ్డి, రాములు పాల్గొన్నారు.

**నవాబుపేట:** నవాబుపేట మండల కేంద్రంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతమోళ్ల యాదయకర్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల గూర్చి మా పార్టీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సలహాదారు మందుల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తంచారి, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్‌రెడ్డి, కార్యదర్శి మాణిక్‌రెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్, జగన్‌రెడ్డి, విద్యార్థి విభాగం అనిల్ కుమార్, మాల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కులకచర్ల:** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కేబీ రాజు, ప్రధాన కార్యదర్శి గజ్జిలక్ష్మయ్య, సోసైటీ డైరెక్టర్ కొండయ్య, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్యగౌడ్, నాయకులు మహిపాల్‌రెడ్డి, అంజిలయ్య, లక్ష్మయ్య, సారా శ్రీనివాస్, నర్సింహులు, సత్యనారాయణ, రాములు, రాములుగౌడ్, శ్రీశైలం, వెంకట్, రాములూనాయక్, వెంకటయ్య, లక్ష్మి వెంకట్‌రాములు, కాంగారి బాలు, వెంకటయ్య, గజ్జి రాములు, మహేశ్, నాగన్న, బిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**మర్పల్లి:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ గఫార్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు సోహెల్, గౌస్, నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, రాజు, నర్సింహులు, రవి, రాజు, వెంకట్ పాల్గొన్నారు.

**దోమ:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపాల్‌గౌడ్, మాజీ డీపీటీసీ లక్ష్మయ్యముదిరాజ్, మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం, సొసైటీ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్య క్షుడు రాజిరెడ్డి, కోఆప్షన్ ఖాజాపాష,నాయకులు శశిధర్‌రెడ్డి, ఫకీర్ మైనోద్దీన్, రాములు, అనంతయ్య పాల్గొన్నారు.

మర్పల్లిలో..

కులకచర్లలో..

నవాబుపేటలో..

దోమలో..

## నేరుగా పోలీస్ స్టేషన్‌కు రండి

బషీరాబాద్, డిసెంబర్ 17 : మధ్యవర్తిత్వం లేకుండా ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌కు రావాలని తాండూరు రూరల్ సీఐ వై. నగేష్ సూచించారు. ఎస్సీ పర్యటన నేపథ్యంలో మంగళ వారం బషీరాబాద్ పోలీస్ స్టేషన్ వచ్చారు. ఎస్సీ పర్యటన రద్దు కావడంతో స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఎస్సై శంకర్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం జరిగేలా చూస్తామన్నారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించేలా సిబ్బందికి సూచిస్తామన్నారు. మండల కేంద్రంలో జరిగే దొంగతనాల విషయంపై ఆరా తీశారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన

పరిగి, డిసెంబర్ 17: పరిగి పట్టణంలో మంగళవారం జరిగిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్లు మునీర్, శ్రీనివాస్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## బైక్‌ను ప్రైవేట్‌బస్సు ఢీకొని వ్యక్తి మృతి

పరిగి, డిసెంబర్ 17 : బైక్‌ను ప్రైవేట్‌బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతిచెందగా మరో వ్యక్తికి గాయాలయ్యాయి. పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం పరిగి వైపు నుంచి ఖుదావంద్‌పూర్‌కు మోటర్‌సైకిల్‌పై వెళ్తున్న ఈడిగి ఆంజ నేయులు ఎదురుగా గుర్రాలు రావడంతో సడన్‌గా బ్రేక్ వేశాడు. ఆ వెంటనే వస్తున్న ప్రైవేట్ బస్సు మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఈడిగి ఆంజనేయులు రెండు కాళ్లు విరిగి పోగా అక్కడికక్కడే మృతిచెందాడు. మరో వ్యక్తి అల్లాపూర్ గ్రామానికి చెందిన ఆంజనేయులుకు గాయాలవ్వగా పరిగి ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

## నమ్మించి.. నయవంచన

బంజారాహిల్స్, డిసెంబర్ 17 : పెళ్లి చేసుకుంటానంటూ నమ్మించి ఓ యువతిపై లైంగికదాడికి పాల్పడిన ఓ నిందితుడిని అందుకు సహకరించిన మరో వ్యక్తిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్‌లోని ఓ యూట్యూబ్ చానెల్ కార్యాలయంలో మూడేళ్ల క్రితం రిసెప్షనిస్ట్‌గా చేరిన ఓ యువతి(25)తో అదే చానెల్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న నవకాంత్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. పలు రంగాలకు చెందిన వ్యక్తులతో ఇంటర్వ్యూల కోసం వెళ్తున్న సమయంలో నవకాంత్ సదరు యువతిని కూడా తనతో పాటు తీసుకువెళ్లేవాడు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం ఓ గెస్ట్‌హౌజ్‌కు తీసుకువెళ్లిన నవకాంత్ ఆమె ఒంటరిగా ఉన్న సమయంలో లైంగికదాడి చేశాడు. జరిగిన విషయం ఎవరికీ చెప్పవద్దని, త్వరలో పెళ్లి చేసుకుందామంటూ నమ్మబలికాడు. పెళ్లిపేరుతో నమ్మించి మరికొన్ని సార్లు అమెపై లైంగికదాడి చేసిన తర్వాత వేరే యువతిని పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత బాధితురాలిని ఉద్యోగం లోనుంచి తీసేశాడు. ఈ తతంగమంతా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితురాలు నిర్ణయించుకోగా నటరాజ్ అనే వ్యక్తి రాజీ కుదుర్చుకుందామంటూ కేబీఆర్ పార్కు వద్దకు తీసుకెళ్లి ఆమెపై దాడిచేసి వెళ్లిపోయాడు. నవకాంత్ వద్ద నగ్నవీడియోలు ఉన్నాయని అవి బయట పెడితే జీవితం నాశనమవుతుందని అదే ఆఫీసులో పనిచేస్తున్న మరో యువతి..బాధితురాలిని బెదిరించసాగింది. దీంతో తనపై లైంగికదాడికి పాల్పడిన నవకాంత్‌తో పాటు బెదిరింపులకు గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## తట్టేపల్లిని మండలంగా చేయాలి

తాండూరు, డిసెంబర్ 17: పెద్దేముల్ మండల పరిధిలోని తట్టెపల్లి గ్రామాన్ని ప్రభుత్వం మండలంగా చేయాలని మంగళ వారం అసెంబ్లీలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరాడు. కొంత కాలంగా ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతో పాటు నిరాహార దీక్షలు కూడా చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తట్టేపల్లిని మండలంగా మారుస్తే అక్కడి ప్రజలకు న్ని విధాలుగా మేలు జరుగుతుందన్నారు.

## తాండూరు రూరల్ సీఐగా నగేష్ బాధ్యతలు

తాండూరు రూరల్, డిసెంబర్ 17 : తాండూరు రూరల్ సీఐగా నగేష్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి నుంచి బదిలీపై తాండూరు రూరల్‌కు వచ్చిన నూతన సీఐకి కరణ్‌కోట ఎస్సై విఠల్‌రెడ్డి స్వాగతం పలికారు.

## వాహనాలు వేలం

సిటీబ్యూరో, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీసులు వివిధ కారణాలతో స్వాధీనం చేసుకున్న 353 వాహనాలను ఇంత వరకు ఎవరూ క్లెయిమ్ చేయకపోవడంతో వాటిని బహిరంగ వేలం వేయనున్నట్లు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వాహనాలపై ఎవరికైనా అభ్యంతరం ఉంటే ప్రకటన వెలువడిన ఆరు నెలలోపు ఆయా వాహనాల యజమానులు, హైపోతికేషన్ ఉన్నవాళ్లు సంబంధిత పత్రాలతో కమిషనర్‌కు దరఖాస్తు చేయాలని సూచించారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ఈ వాహనాలు ఉన్నాయని, వివరాలకు రిజర్వు ఇన్‌స్పెక్టర్ వీరలింగం (9490 617317)ను సంప్రదించాలని లేదా సైబరాబాద్ పోలీస్ అధికారిక వెబ్‌సైట్‌లో(www.cyberabadpolice.gov.in)లో వాహనాలను వివరాలు పరిశీలించుకోవచ్చని సూచించారు.

## శబ్దకాలుష్యం లేకుండా చూడాలి

మన్సూరాబాద్, డిసెంబర్ 17: స్పెషల్ డ్రైవ్ నిర్వహించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న బైకుల సైలెన్సర్లను పోలీసులు మార్చారు. మంగళవారం కొత్తపేట చౌరస్తా వద్ద తనిఖీలు చేపట్టి రెండు బుల్లెట్లను పరిశీలించారు. ఇద్దరు వాహనదారులు సౌండ్‌ఎక్కువగా వచ్చే సైలెన్సర్లను అమర్చుకోవడంతో వాటిని తొలగించారు. తొలగించిన సైలెన్సర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు జరిమానా విధించారు. ఎల్బీనగర్ ట్రాఫిక్ సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. శబ్ద కాలుష్యానికి కారణమైన వాహనదారులపై కేసు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తామన్నారు. అదనపు ట్రాఫిక్ సీఐ నాగరాజు, ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

## పదేళ్ల నాటి కిడ్నాప్, హత్య కేసులో... నిందితుడికి జీవిత ఖైదు

రంగారెడ్డి జిల్లా కోర్టులు, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): పదేళ్ల క్రితం.. మైనర్ బాలిక(16)ను కిడ్నాప్ చేసి హత్య చేసిన నిందితుడు దబ్బగోటి వెంకటేశ్(33)కు రంగారెడ్డి జిల్లా పోక్సో ప్రత్యేక న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా, లింగ సముద్రం మండలం ఎర్రారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ మేస్త్రీ పనిచేయడానికి వనస్థలిపురానికి వలసవచ్చాడు. ఈ క్రమంలో మైనర్ బాలిక తల్లి కూలి పనులకు వెలుతున్న క్రమంలో నిందితుడు పరిచయం పెంచుకున్నాడు.వెంకటేశ్ తన అవసరం నిమిత్తం బాలిక తల్లి దగ్గర 2లక్షలు అప్పుగా తీసుకోగా దాని వడ్డీ కోసం బాలిక ఫోన్ చేసేది. ఈ క్రమంలో ఆ బాలికతో నిందితుడికి పరిచయం పెరిగింది. ఈ క్రమంలో బాలికకు పెళ్ళి చేసుకుంటానని వెంకటేశ్ మాయమాటలు చెప్పి శారీరకంగా లొంగదీసుకున్నాడు. పెళ్లి చేసుకుందామని చెప్పే సరికి బాలిక తన ఇంట్లో నుంచి లక్షన్నర రూపాయలు, తులంన్నర బంగారం కూడా తీసుకొని వెంకటేశ్ వద్దకు వెళ్లింది. 2014 జనవరి 7న వెంకటేశ్ తన సొంత గ్రామానికి బాలికను తీసుకెళ్లి హత్య చేసి పారిపోయాడు.ఈ కేసులో న్యాయస్థానం నిందితుడికి యావజ్జీవ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది.

పుప్పాలగూడ టోల్‌గేట్ సమీపంలో సోలార్ రూఫ్‌టాప్ సైకిల్ ట్రాక్ స్తంభాలను తొలగించిన దృశ్యం

## సోలార్ రూఫ్‌టాప్ సైక్లింగ్ ట్రాక్ స్తంభాలు తొలగింపు

### ఔటర్‌పై ట్రాఫిక్ మళ్లింపు కోసమేనంటున్న అధికారులు

మణికొండ/ శేరిలింగంపల్లి, డిసెంబర్ 17: గచ్చిబౌలి ఔటర్ రింగురోడ్డు ప్రాంతంలో నానక్‌రాంగూడ టోల్‌గేట్ సమీపంలో ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డుకు ఆనుకొని ఉన్న సోలార్ రూఫ్‌టాప్ సైకిల్ ట్రాక్ స్తంభాలను తొలగించిన వీడియోలు మంగళవారం సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే ఎక్కడ లేని విధంగా దాదాపు 23 కిలోమీటర్ల మేర ఔటర్ చుట్టు పక్కల కోకాపేట్ పరిసర ప్రాంతాల్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.

కాంగ్రెస్ ప్రభు త్వం అభివృద్ధి పనులు చేపట్టకపోగా ఉన్న వాటిని ఇలా కూల్చివేస్తుందని సోషల్ మీడియాలో వైరల్ అయిన పోస్టుకు నెటిజన్లు కామెంట్లు చేశారు. హెచ్ఆర్‌డీసీఎల్ అధికారులు మొత్తం 14 స్తంభాలను తొలగించి 60 సోలార్ ప్లేట్లను తీసివేశారు. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నివారించేందుకే తొలగించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో మణికొండ, ల్యాంకో హిల్స్, చిత్రపురికాలనీ, పుప్పాలగూడ, మైహోం అవతార్ తదితర ప్రాంతాల వాసులు అవుటర్ మీదుగా మరింత సులభంగా ప్రయాణించేందుకు, అలాగే కనెక్టివిటీ ర్యాంపును నిర్మించేందుకు సైకిల్‌ట్రాక్‌ను తొలగించామని తెలిపారు. సైక్లింగ్ చేసుకునే వారు యథావిధిగా కొనసాగవచ్చని, ఎలాంటి అంతరాయం లేకుండా పనులను చేపడుతామని హెచ్ఆర్‌డీసీఎల్ అధికారులు పేర్కొన్నారు. మిగతా చోట్ల యథావిధిగా సైక్లింగ్ ట్రాక్ ఎప్పటిలాగే ఉంటుందని తెలిపారు.

తొలగించిన తర్వాత సోలార్ రూఫ్‌టాప్ సైకిల్ ట్రాక్

## పోగొట్టుకున్న బంగారు గొలుసు అప్పగింత

హిమాయత్‌నగర్, డిసెంబర్ 17 : పోగొట్టుకున్న రెండు తులాల బంగారు గొలుసును రెండు గంటల వ్యవధిలోనే నారాయణగూడ పోలీసులు గుర్తించి బాధితుడికి అప్పగిం చారు. సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, నారాయణగూడ ఇన్‌స్పెక్టర్ యు.చంద్ర శేఖర్, డీఎస్సై వెంకటేశ్‌లు తెలిపిన వివరాల ప్రకారం బర్కత్‌పురలోని శకుంతల సదన్ అపార్ట్ మెంట్‌లో నివాసం ఉండే ఎం.కార్తీక్ (17) మంగళవారం తన ఇంటి నుంచి బయలు దేరి నారాయణగూడలోని కాలేజీకి వెళ్తున్న క్రమంలో అతని మెడలో ఉన్న 2 తులాల బంగారు గొలుసును పొగొట్టుకున్నాడు. దీంతో ఆందోళన చెందిన కార్తీక్ పోలీ సులకు ఫిర్యాదు చేయగా వెంటనే క్రైం పోలీసులు స్పందించి సీసీ పుటేజీలను పరిశీలిం చగా నారాయణగూడలోని ఓ కాలేజీ ముందు పడిపోయినట్లు గుర్తించి సంఘటన స్థలానికి వెళ్లి చూడగా బంగారు గొలుసు కన్పించింది.దీంతో బంగారు గొలుసును స్వాధీనం చేసుకుని బాధితుడు కార్తీక్‌కు తిరిగి అప్పగించారు.ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మురుగును తొలగించండి

పూడూరు, డిసెంబర్ 17 :అంగడి చిట్టంపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో రోడ్లపైనే మురుగు నీరుతో పాటు చెత్త నిల్వడంతో ఆ రోడ్డు నుంచి నడవలంటే ఇబ్బందిగా మారిందని స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో సర్పంచులు ఉండగా మురుగు నీరు, చెత్త చెదారం లేకుండా చూసేవారు. ప్రస్తుతం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి పాలనలో, గ్రామ పంచాయతీ కార్యద ర్శులు సమస్యలు పట్టించుకోవడంలేదనే విమర్శలు వ్యక్తమౌతున్నాయి. గత కొన్ని నెలల నుండి గ్రామంలో మురుగుకాల్వల శుభ్రం చేయించడంలో అధికారులు విఫలమయ్యారని కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకుడు పి.శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Smt. Jallu Swathi W/o Sri Jallu Venkateshwarlu, aged 37 years, Occ: House hold R/o H.No.1-101, Sampathraopally,Veepanagandla, Tumkunta, Mahabubnagar **Applicant / Borrower / Property holder** వా క్రయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవలానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు,గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సు (7) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి వా క్రయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
All that the part and parcel of residential house Plot No.94 East part total extent 250 sq.yards, in Sy.No.113, 115/P, 116, 117, 118/P, 119, 120/P, 121, 122, 123, 145, 146/P, 147, 194, 195, 197/P, 198/P, 201, 209/P, 210/P situated within the limits of Doskal Village, Farooqnagar Mandal, R.R. Dist. **Bounded by: East:** Plot No.93, **West:** Plot No.94 west part, **North:** 60 ft. Road, **South:** Plot No.99 part and 100 part.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Namala Dhanalakshmi W/o Namala Ramesh, aged 33 years, Occ: Pvt. Employee R/o H.no.1-6/4/1, Teachers colony, near Brilliant High School, Shadnagar, Farooqnagar, R.R Dist., **Applicant / Borrower / Joint Property holder,** Namala Ramesh S/o Namala Satyanarayana, aged 34 years, Occ: Pvt. Employee R/o H.No.1-6/4/1, Teachers colony, Near Brilliant High School, Shadnagar, Farooqnagar, R.R. Dist.,- **Co-Applicant / Joint Property holder,** వా క్రయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవలానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సు (7) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి వా క్రయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్ నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
All that the part and parcel of residential house Plot No.69 total extent 150 sq.yards, in Sy.no.32/1 named as Challa Sanjeeva Reddy Colony, situated within the limits of Alisab guda Village, Lingareddyguda gram panchayath, Farooqnagar, R.R. Dist. **Bounded by: East:** 33 ft. Road, **West:** Plot No.55, **North:** 33 ft. Road, **South:** Plot No.68.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar,
Mahabubnagar. Cell: 9440330760